క్లుప్తంగా

నేడు వైఎస్సార్ సీపీ భారీ ర్యాలీ

కాకినాడ రూరల్: చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు పూర్తయిన సందర్భంగా వైఎస్సార్ సీపీ శుక్రవారం భారీ ర్యాలీ నిర్వహించనుంది. పార్టీ రూరల్ నియోజకవర్గ కో ఆర్డినేటరు, మాజీ మంత్రి కురసాల కన్నబాబు ఆధ్వర్యంలో ఉదయం 9 గంటలకు నిరసన, బైక్ ర్యాలీ ప్రారంభం కానుంది. తొలుత రమణయ్యపేట వైద్యనగర్‌లోని కన్నబాబు నివాసం వద్ద పార్టీ కార్యాలయం నుంచి నాగమల్లితోట జంక్షన్ మీదుగా సర్పవరం జంక్షన్, తహసీల్దార్ కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించి చంద్రబాబు మోసపూరిత హామీలపై నిరసన వ్యక్తం చేయనున్నారు. నియోజకవర్గంలోని కాకినాడ రూరల్, అర్బన్ డివిజన్లు, కరప మండలానికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు భారీగా ర్యాలీలో పాల్గొనాలని కన్నబాబు పిలుపు ఇచ్చారు.

పాఠశాలలో స్వచ్ఛ భారత్

తరగతి గదులు శుభ్రం చేస్తున్న అలయన్స్ క్లబ్ సభ్యులు

బాలాజీచెరువు: అలయన్స్ క్లబ్ కాకినాడ శరవణ్ ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీనగర్ మున్సిపల్ బాలికోన్నత పాఠశాలలో స్వచ్ఛ భారత్ నిర్వహించారు. క్లబ్ అధ్యక్షుడు యాళ్ల రత్నారావు మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చన్నారు. జోన్ చైర్మన్ కేదారిశెట్టి శ్రీదేవి పాఠశాల పరిసరాలు శుభ్రంచేసి క్లబ్ ద్వారా ఇటువంటి కార్యక్రమల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. క్లబ్ వ్యవస్థాపకుడు దిలీప్‌కుమార్ సదనాని, మురళీధర్, సేతుమాధవరావు, నంబూరి సతీష్ పాల్గొన్నారు.

లిఫ్ట్ నిలచి ఉద్యోగుల అవస్థలు

లిఫ్ట్ పనిచేయక ఇబ్బంది పడుతున్న ప్రజలు

కాకినాడ లీగల్: నగరపాలక సంస్థ కార్యాలయంలో మూడు రోజులుగా లిఫ్ట్ పనిచేయక ప్రజలు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో నిత్యం వివిధ పనులపై కార్యాలయానికి వచ్చే వారు పై అంతస్తులకు వెళ్లాలంటే అవస్థలు పడుతున్నారు. ఈ భవనంలో రెవెన్యూ విభాగానికి సంబంధించి పన్నులు, ఇతర పరిపాలన సేవలకు వచ్చే వారు, సిబ్బంది సైతం మెట్లు ఎక్కి దిగలేక ఇబ్బంది పడుతున్నారు. లిఫ్ట్ మరమ్మతులపై నగరపాలక సంస్థ కమిషనర్ స్పందించి, సత్వరం మరమ్మతు చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

పొంచి ఉన్న కార్‌చిచ్చు

పెదకొత్తూరు వద్ద దగ్ధమవుతున్న కారు (ఫైల్)

- రహదారులపై భగ్గుమంటున్న వాహనాలు
- వరుస ఘటనలతో కలవరం
- వేసవిలోనే అధికం
- తీవ్ర ఎండలు, సాంకేతిక లోపాలే కారణం
- రెండేళ్లలో 30 ప్రమాదాలు

కాకినాడ క్రైం: నిప్పులు చెరుగుతున్న ఎండలు.. సాంకేతిక లోపాలతో రహదారులపై 'కార్'చిచ్చులు రేగుతున్నాయి. రయ్..మంటూ దూసుకెళుతున్న వాహనాలు ఉన్నట్టుండి క్షణాల్లో కాలి బూడిదవుతున్నాయి. కాకినాడ ఆనంద్ థియేటర్ సమీపాన మంగళవారం ఓ కారు ఇంజిన్ నుంచి ఒక్కసారిగా మంటలు వచ్చి, అగ్నికి ఆహుతైపోయింది. డ్రైవర్ ప్రాణాలతో బయటపడ్డాడు. అప్పటికే ఎండలో నిలిపి ఉంచిన కారు రేడియేటర్‌లో సాంకేతిక లోపం వల్ల ఈ ప్రమాదం జరిగిందని గుర్తించారు. కాకినాడ గైగోలుపాడు వద్ద ఓ కారులో ఇటీవల ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. కారు నడుపుతున్న మహిళ త్రుటిలో బయటపడింది. ఇంజిన్‌లో సాంకేతిక లోపం ఈ ప్రమాదానికి కారణమైంది. కరప మండలం పెదకొత్తూరు వద్ద ఇటీవల ఓ ట్రావెల్స్ కారు అడుగు భాగానికి గడ్డి చుట్టుకోవడంతో మంటలు రేగి వాహనం దగ్ధమైంది. వెనుక నుంచి వస్తున్న ఓ మోటార్ సైక్లిస్టు ప్రమాదాన్ని గుర్తించి అప్రమత్తం చేయడంతో అందులోని ప్రయాణికులు, డ్రైవర్ సురక్షితంగా బయట పడ్డారు. హైదరాబాద్ నుంచి సామర్లకోట వస్తున్న ఓ లారీ కాలి బూడిదైంది. తీవ్రమైన ఉష్ణోగ్రతకు అప్పటికే ఆ లారీ వేడెక్కిపోగా.. అందులోనే డ్రైవర్ చిన్న గ్యాస్ సిలిండర్‌తో వంట చేయడం ఈ ప్రమాదానికి కారణమైంది. ఇటీవల వరుసగా జరుగుతున్న ఇటువంటి ప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయి. గడచిన రెండేళ్లలో ఇటువంటి ప్రమాదాలు ఏకంగా 30 జరిగాయంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. వీటిలో ఎక్కువ ప్రమాదాలు వేసవిలోనే జరుగుతున్నాయి. మంటల్లో చిక్కుకుంటున్న వాహనాల్లో కార్లే అధికంగా ఉన్నాయి.

ఇవీ కారణాలు

- బయటి ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉండటంతో ఇంజిన్, వైరింగ్, ఇంధన వ్యవస్థలు మరింత వేడెక్కిపోతాయి.
- ఇంధన లీకేజీలు ప్రమాదాలకు కారణమని నిపుణులు నిర్ధారిస్తున్నారు. పెట్రోలు, డీజిల్ లీకవుతున్నపుడు వేడి భాగాలు లేదా స్పార్క్ తగిలితే వెంటనే మంటలు చెలరేగవచ్చు.
- విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల కూడా వాహనాల్లో తరచూ మంటలు రేగుతున్నాయి. పాతబడిన వైర్లు, దెబ్బ తిన్న ఇన్సులేషన్, తప్పుగా అమర్చిన యాక్సెసరీస్, మ్యూజిక్ సిస్టం, ఫాగ్ లైట్ల వంటివి పలుమార్లు షార్ట్ సర్క్యూట్‌కు కారణమవుతున్నాయి.
- ఇంజిన్ ఓవర్ హీటింగ్ కూడా మరో కారణం. రేడియేటర్ సమస్యలు, కూలెంట్ తక్కువగా ఉండటం వల్ల ఇంజిన్ అధికంగా వేడెక్కి, అగ్ని ప్రమాదాలు జరుగుతున్నాయి.
- సీఎన్‌జీ/ఎల్‌పీజీ గ్యాస్ లీకేజీ ఉంటే చిన్న నిప్పు రవ్వ కూడా పెను ప్రమాదానికి దారి తీయవచ్చు.
- మండే గుణం ఉన్న వస్తువులను వాహనంలో ఉంచడం లేదా తరలించడం వల్ల ప్రమాదాలు జరగవచ్చు. పెట్రోలు, డీజిల్, గ్యాస్ సిలిండర్లు, లైటర్లు, పవర్ బ్యాంకులు, ఏరోసోల్ స్ప్రేల వంటివి కారు లోపల ఉంచినప్పుడు, వాతావరణంలో ఉష్ణోగ్రతలు పెరిగినప్పుడు పేలే అవకాశం ఉంటుంది.
- ఇంజినీరింగ్‌కు అతీతంగా వాహనాల్లో మార్పులు చేస్తే వైరింగ్, ఎలక్ట్రికల్ వ్యవస్థల్లో మార్పులు చోటు చేసుకుని అగ్ని ప్రమాదాలు జరిగే ఆస్కారముంటుంది.
- ఎలక్ట్రికల్ వాహనాల్లో బ్యాటరీ లోపాల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి.
- వాహనాల్లో డిస్క్ బ్రేకులు ప్రమాదకరం. అవి ఒక్కసారిగా పట్టేస్తే నిప్పురవ్వలు రేగుతున్నాయి.

కాకినాడలో మంగళవారం కారులో చెలరేగిన మంటలను అదుపు చేస్తున్న ఫైర్ సిబ్బంది

సామర్లకోటలో మంటల్లో దగ్ధమవుతున్న లారీ (ఫైల్)

- వాహనం నడిపేటప్పుడు బ్రేక్, క్లచ్, యాక్సిలరేటర్ల వినియోగం తెలియకపోతే వాహనంపై ఒత్తిడి పడి అగ్ని ప్రమాదాలు జరగవచ్చు.
- చెత్త కుప్పలు, కరెంటు స్తంభాలు, ఇంటి నిర్మాణాలు జరుగుతున్న ప్రదేశాల్లో వాహనాలను నిలిపి ఉంచరాదు.
- సామర్థ్యానికి మించిన బరువు ఇంజిన్‌పై ఒత్తిడి పెంచి, ఉష్ణాన్ని ఉద్గారిస్తుంది.
- వాహనం లోపల వంటా వార్పు కొంప ముంచుతుంది.
- కొవ్వొత్తులు వెలిగించి, కేక్ కటింగ్‌లు, ఫోమ్ స్ప్రేలు మంటలకు ఆస్కారమిస్తాయి.

ఈ జాగ్రత్తలు మేలు

- కాలం చెల్లిన వాహనాలు వినియోగించరాదు.
- సామాజిక మాధ్యమాల్లో చూసి వాహనాల్లో సొంతంగా మార్పులు చేయడం ఎంతమాత్రం భద్రం కాదు.
- వాహనానికి క్రమం తప్పకుండా సర్వీస్ చేయించాలి.
- ఇంధన లీకేజీలను నివారించాలి.
- కూలెంట్ స్థాయిని ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకోవాలి.
- ఎలక్ట్రికల్ వైరింగ్‌ను పరిశీలించాలి.
- వాహనంలో చిన్న ఫైర్ ఎక్స్‌టింగ్విషన్‌తో పాటు అత్యవసర వేళ వాహనం అద్దాలు బద్దలుగొట్టే పరికరాన్ని అందుబాటులో ఉంచుకోవాలి.
- లైటర్లు, స్ప్రే క్యాన్ల వంటి వాటిని ఎండలో ఉంచిన వాహనాల్లో వదిలేయకూడదు.
- ప్రయాణాలు లేనప్పుడు ఇంధనం ఫుల్ ట్యాంక్ చేయించకూడదు.
- వాహనాలను ఎండల్లో పార్క్ చేయవద్దు.

ప్రాణాలు పోయే ప్రమాదం

ఇటువంటి ప్రమాదాలు ఇటీవల పెరిగాయి. ఇటువంటి ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాలు పోయే ప్రమాదం ఉంటుంది. ఏడాది క్రితం కాకినాడ రూరల్‌లో వాహనంలో మంటలు చెలరేగి ఆటోలో ప్రయాణిస్తున్న వ్యక్తి ప్రాణం పోయింది. సాధారణంగా ఇంజిన్ లోపల మంటలు చెలరేగినప్పుడు వెంటనే తెలియదు. మంటలు బయటకు వచ్చేలోపే కీలక వ్యవస్థలన్నీ విఫలమవుతాయి. అదే సమయంలో వాహనం అన్‌లాక్ కాకపోవచ్చు. ఆ సమయంలో బయట పడటం కష్టం కావచ్చు. రోడ్ల పైకి వాహనాలను తెచ్చేటప్పుడే సాంకేతిక లోపాలు, వాతావరణ పరిస్థితులను గమనించుకోవాలి. అప్రమత్తంగా ఉండాలి.

– ఉద్దండురావు సుబ్బారావు, ఏడీఎఫ్ఓ, కాకినాడ

వేతన వెతలు సుఖాంతం!

- నిధి పోర్టల్‌లో చురుగ్గా డిజిటల్ సిగ్నేచర్
- నెలాఖరుకు జీజీహెచ్ సిబ్బందికి జీతాలు!

కాకినాడ క్రైం: జీజీహెచ్‌లో కాంట్రాక్టు ఉద్యోగుల జీతాల విడుదలకు మార్గం సుగమమైంది. నాలుగు నెలలుగా అరువు చాకిరీ చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు ఊరట లభించింది. జీజీహెచ్‌లో 475 మంది కాంట్రాక్టు ఉద్యోగులు పనిచేస్తుండగా వీరిలో 410 మంది నర్సులే ఉన్నారు. మిగిలిన 65 మంది ఫార్మసిస్టులు, డీఈవోలు, ల్యాబ్ టెక్నీషియన్లు సహా వివిధ విభాగాలకు చెందిన ఉద్యోగులు. ఐదు నెలల క్రితం కాంట్రాక్టు ఉద్యోగుల నమోదు కోసం ప్రభుత్వం నిధి పోర్టల్‌ను తీసుకొచ్చింది. ఇదే కాంట్రాక్టు ఉద్యోగుల కొంపముంచింది. నిధి పోర్టల్లో ప్రభుత్వ గణాంకాల ప్రకారం ఉన్న ఉద్యోగుల జాబితాకు, ఇక్కడ పనిచేస్తున్న ఉద్యోగుల సంఖ్యకు సరి పోలలేదు. పోర్టల్ నమోదు కంటే 31 మంది అధికంగా ఉన్నారు. ఆదిలో లెక్క సరిపోతేనే జీతాలు అన్న ప్రభుత్వ నిర్ణయంపై విమర్శలు వెల్లువెత్తాయి. ప్రభుత్వ అసంబద్ధ నిర్ణయానికి ఉద్యోగులు పడిన ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. నెలలు గడుస్తున్నా ప్రభుత్వం మాత్రం దానిని సరిచేయలేదు. ఈ నేపథ్యంలో ఆ ఉద్యోగుల్లో అసంతృప్తి పెల్లుబికింది. మీ తప్పుడు లెక్కలకు మా జీతాలు నిలపడమేంటని ప్రజాప్రతినిధులను నిలదీయడం మొదలుపెట్టారు. తీవ్ర విమర్శల నేపథ్యంలో, తాజాగా నిధి పోర్టల్‌లో వివరాలు ఉన్నవారి జీతాల మంజూరు ప్రక్రియకు ఆటంకం లేకుండా పూర్తి చేయాలని సర్కులర్ జారీ చేసింది. దీంతో నిధి పోర్టల్లో నమోదైన 444 మంది ఉద్యోగుల జీతాలు మంజూరుకు డిజిటల్ సిగ్నేచర్ వెరిఫికేషన్ జీజీహెచ్‌లో కొనసాగుతోంది. జీతాల వెబ్ ట్రెజరీలో ప్రతి నెల 17 నుంచి 25వ తేదీ మధ్య తెరుచుకుంటుంది. ఈ వ్యవధిలో జీతాల బిల్లులు అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. ఆ లోపే ఈ ప్రక్రియ పూర్తిచేసి ట్రెజరీకి సమర్పించేందుకు అధికారులు కృషి చేస్తున్నారు. ఇప్పటికే 80 శాతం మేర వెరిఫికేషన్ పూర్తయ్యింది. ఈ నేపథ్యంలో నెలాఖరు నాటికి కాంట్రాక్టు ఉద్యోగులకు నాలుగు నెలల జీతాలు విడుదల అయ్యే అవకాశం ఉంది.

సర్ సర్వేపై అప్రమత్తం

మాజీ మంత్రి కన్నబాబు

కరప: సర్ సర్వేపై బూత్ లెవెల్ ఏజంట్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కో ఆర్డినేటర్, మాజీ మంత్రి కురసాల కన్నబాబు సూచించారు. మండల పర్యటనలో భాగంగా గురువారం విజయరాయుడు పాలెంలో యండమూరు, పెద్దాపురప్పాడు, విజయరాయుడుపాలెం గ్రామాల బూత్ లెవెల్ ఏజంట్లు, మాజీసర్పంచ్‌లు, పార్టీనాయకులు, కార్యకర్తలతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సర్ పేరుతో తమ పార్టీ మద్దతుదారుల ఓట్లు తొలగించే అవకాశం ఉంటుందన్నారు. ఇంటింటికీ సర్వేకు వచ్చినప్పుడు సర్వే నివేదికలో ఓటర్లు చెప్పిన అన్ని విషయాలు నమోదు చేస్తున్నారో, లేదో పరిశీలించాలన్నారు. ఓట్లు తొలగించినా, మృతి చెందినవారి జాబితాలో చేర్చినా సమగ్రంగా పరిశీలించాలన్నారు. సర్వే అనంతరం సవరించిన ముసాయిదా ఓటర్ల జాబితాను పరిశీలించి, ఏమైనా అభ్యంతరాలుంటే వెంటనే సంబంధిత అధికారులకు ఫిర్యాదుచేయాలని కన్నబాబు కోరారు. నియోజకవర్గ బీసీ సెల్ కన్వీనర్ కాదా వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ వెలుగుబంటి సీతారామ రాఘవ, సాదే ఆశాజ్యోతి, వాసంశెట్టి రామారావు, మార్లెళ్ల వెంకటరమణ, పార్టీ నాయకులు నున్న వెంకటేశ్వరరావు, సవిలే రాజేష్, దాలిపర్తి శ్రీనివాస్, పి.పుల్లేశ్వరరావు, నల్లా బాలాజీ, బూలా రాజు, మాతా అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

బీఎల్ఓలకు కార్యకర్తలకు సర్ సర్వేపై సూచనలిస్తున్న మాజీ మంత్రి కన్నబాబు

యాప్ ద్వారా ఎరువులు

కాకినాడ రూరల్: సార్వా సీజన్‌లో రైతులకు బుకింగ్ యాప్ ద్వారానే ఎరువులు విక్రయించనున్నట్టు మండల వ్యవసాయాధికారి చీకట్ల సత్యనారాయణ పేర్కొన్నారు. పండూరు సొసైటీలో గురువారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎరువుల విక్రయాలను నేషనల్ ఫెర్టిలైజర్ సేల్ వర్క్(ఎన్ఎఫ్ఎస్ఎఫ్) యాప్ ద్వారా జరపాలని నిర్దేశించిందన్నారు. ఎన్ఎఫ్ఎస్ఎఫ్ యాప్‌ను ప్రయోగాత్మకంగా ఆంధ్రప్రదేశ్‌లో కాకినాడ, కృష్ణా జిల్లాలలో పైలట్ ప్రాజెక్ట్‌గా అమలు చేస్తున్నారన్నారు. ఏడీఏ దుర్గాలక్ష్మి మాట్లాడుతూ ఖరీఫ్‌లో ఎరువులను రైతులు పీఏసీఎస్ సొసైటీలు, ఆర్ఎస్‌కేలు, రిటైల్ డీలర్ల ద్వారా యాప్ ద్వారా పొందవచ్చన్నారు. పూర్తి విస్తీర్ణానికి ఎరువులు అందజేస్తారని, అలాగే కౌలు రైతులు కూడా వారి రైతుల తరపున పొందవచ్చన్నారు. ముందుగా క్యూఆర్ కోడ్ ద్వారా పొంది తదుపరి సరఫరా దారుల స్కాన్ ద్వారా ఎరువులు తీసుకోవచ్చన్నారు. ఈ సందర్భంగా రైతులకు యూరియా, డీఏపీ కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు చిలుకూరి రామ్‌కుమార్, నీటి సంఘ అధ్యక్షుడు నాగిరెడ్డి అమ్మిరాజు తదితరులు పాల్గొన్నారు.

యాప్ ద్వారా ఎరువులు పొందే విధానంపై అవగాహన కల్పిస్తున్న ఏఓ సత్యనారాయణ

ఖేత్ బచావోపై అవగాహన అవసరం

కూరాడలో రైతులతో మాట్లాడుతున్న ఎంఏఓ సత్య

కరప: నేల సంరక్షణ, వ్యవసాయ పరిరక్షణ, రైతు సంక్షేమం ధ్యేయంగా కేంద్రప్రభుత్వం అమలుచేస్తున్న ఖేత్ బచావో అభియాన్ గురించి రైతులందరూ అవగాహన కల్పించుకోవాలని ఎంఏఓ ఇమ్మిడిశెట్టి సత్య పేర్కొన్నారు. గురువారం కూరాడ, నడకుదురు గ్రామాల్లో ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆమె రైతులకు పలు సూచనలిచ్చారు. పంచ సూత్రాల ఆధారంగా సాగుచేస్తే రైతులు తక్కువ పెట్టుబడులతో నాణ్యమైన అధిక దిగుబడులు సాధించ వచ్చన్నారు. ఇందులో ప్రధానంగా భూసార పరీక్షలు, పంటలు పరిస్థితులు ఆధారంగా ఎరువుల వినియోగం, ప్రకృతి వ్యవసాయం, సేంద్రియ ఎరువులతో భూసారాన్ని పరిరక్షించుకోవాలన్నారు. రైతులు ఫెర్టిలైజర్ ఫ్రేమ్ వర్క్ యాప్ గురించి కూడా అవగాహన కల్పించుకోవాలన్నారు. దీని ద్వారా ఎరువులు ఎలా పొందాలో వివరించారు. ఎల్‌నినో పరిస్థితుల దృష్ట్యా రైతులు జూలై నెలాఖరు నాటికి ఖరీఫ్ వరినాట్లు పూర్తి చేసుకోవాలని ఆమె సూచించారు.

పేదలకు కళ్లజోళ్లు, దుస్తుల పంపిణీ



కళ్లజోళ్లు పంపిణీ చేస్తున్న డాక్టర్ బాలకృష్ణ

బాలాజీచెరువు: బాదం బాలకృష్ణ క్లాత్ అండ్ ఐగ్లాస్ ప్రాజెక్టు ద్వారా ఏడాదికి 3 వేలమందికి ఉచితంగా కళ్లజోళ్లు, దుస్తులు పంపిణీ చేస్తున్నామని ప్రాజెక్టు చైర్మన్ బాలకృష్ణ పేర్కొన్నారు. స్థానిక రామారావుపేట లయన్స్ హాల్లో శుక్రవారం 86 మందికి లయన్స్ సీనియర్ సభ్యుడు పీవీ సుబ్బారావు కళ్లజోళ్లు, వస్త్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ కార్యదర్శి ఎన్.కల్యాణి, శ్రీను, జరీన పాల్గొన్నారు.

ఐడియల్‌లో 'టెక్ ఫర్ ఆల్ ట్రైనింగ్'

బాలాజీచెరువు: ఐడియల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాలలో జూలై 3వ తేదీ వరకూ నిర్వహించే 'టెక్ ఫర్ ఆల్ ట్రైనింగ్' ప్రోగ్రాం శుక్రవారం ప్రారంభమైంది. కాగ్నిజెంట్ ఫౌండేషన్ ఇండియా, ఐసీటీ అకాడమి సంయుక్తంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ జీవీ కృష్ణంరాజు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ శిక్షణలో పాల్గొనడం ద్వారా భవిష్యత్‌లో ప్లేస్‌మెంట్ సాధనకు ఇది మంచి అవకాశమని తెలిపారు. ఐసీటీ అకాడమీ స్టేట్ ప్రాజెక్టు హెడ్, ఇ.దినేష్, టీపీఓ ఎ.రమేష్, ప్రిన్సిపాల్ శ్రీకాంత్, ఏవో జీవీకే వర్మ పాల్గొన్నారు.

నవ చేతనపై శిక్షణ

కరప: నవ చేతన యాప్ ద్వారా ఏఐ ఆధారిత బాలల అభివృద్ధికి అంగన్‌వాడీలు కృషి చేయాలని ఐసీడీఎస్ సీడీపీఓ వై.లక్ష్మి పేర్కొన్నారు. వేములవాడ హైస్కూలులో గురువారం ఏఐ ఆధారిత ఎర్లీ చైల్డ్‌హుడ్ డెవలప్‌మెంట్ స్క్రీనింగ్ నిర్వహణపై అంగన్‌వాడీలకు ఏర్పాటుచేసిన శిక్షణలో ఆమె మాట్లాడారు. నవచేతన ద్వారా ఆరేళ్ల లోపు చిన్నారుల అభివృద్ధికి శాస్త్రీయ పద్ధతిలో అంచనా వేసి, అభివృద్ధి ఆలస్యాలను ప్రారంభ దశలోనే గుర్తించేందుకు అవకాశం కలుగుతుందన్నారు. ఎస్.పద్మశ్రీ, కె.విజయలక్ష్మి, కె.అన్నపూర్ణ, డి.మణి, జి.సూర్యవతి, హెల్త్ సూపర్‌వైజర్ కేవీ రమణారావు నవచేతన యాప్‌పై శిక్షణ ఇచ్చారు.

యాప్‌పై అంగన్‌వాడీలకు శిక్షణ ఇస్తున్న ఐసీడీఎస్ ప్రతినిధులు

సమస్యల పరిష్కారానికే 'గ్రీవెన్స్'

జేసీ అపూర్వ భరత్

కరప: రెవెన్యూ సమస్యల సత్వర పరిష్కారానికి నిర్వహిస్తున్న పబ్లిక్ గ్రీవెన్స్‌ను సద్వినియోగంచేసుకోవాలని జేసీ అపూర్వ భరత్ పేర్కొన్నారు. వ్యవసాయ భూములకు సంబంధించి సమస్యల పరిష్కారానికి గురువారం మండలం నడకుదురులో నిర్వహించిన గ్రీవెన్స్‌లో ఆయన మాట్లాడారు. ఒక నెలలో ఒక గ్రామంలో నాలుగు పర్యాయాలు ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహించి, ప్రజల నుంచి వచ్చే రెవెన్యూ సమస్యలపై ఫిర్యాదులు స్వీకరించి, వారం రోజుల్లో వాటిని పరిష్కరించాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా జేసీ అపూర్వ భరత్ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. అన్నదాత సుఖీభవ పథకం రావడం లేదని ఒకరైతు ఫిర్యాదు చేశారు. తహసీల్దార్ ఏఎల్ సరస్వతి, ఎంపీడీఓ జి.శ్రీనివాస్, ఎంఏఓ ఇమ్మిడిశెట్టి సత్య, మండల సర్వేయర్ ఎస్. రూపవతి, ఆర్ఐ పవన్‌కుమార్, వీఆర్వోలు కె.గణపతి, సీహెచ్ వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

అర్జీలను పరిశీలిస్తున్న జేసీ అపూర్వ భరత్

Ashram Public School, Kakinada
(Senior Secondary School, Affiliated to CBSE, New Delhi)
File No: APS/Estt./2026-27/2 dated 11-06-2026
Wanted Staff
Ashram Pulbic School, Kakinada, invites applications from qualified, trained and experienced candidates for the following
I. Teaching Positions:
- Secondary : Social Science Teachers
- PET : Female
- Librarian : Primay Classes

II. Non-Teaching Positions:
- Typist : 1) Telugu 2) Hindi

Interested and Eligible candidates may apply by sending their resume along with scanned copies of relevant certificates to ashrampublicschool@gmail.com or by submitting them in person at the school office on or before 15th June 2026.
Dt. 11-06-2026 Correspondent-cum-Chairman

సాక్షి క్లాసిఫైడ్స్

Services

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్). ✆ 81422 92071 [B-139]

Wanted

■ Hyd టిఫిన్ సెంటర్‌లో స్టాల్ & ప్యాకింగ్ బాయ్స్, Exp: సూపర్ వైజర్స్ & స్టాఫ్‌ను సప్లై చేసే ఏజెంట్లు కావలెను. జీ:18 వేలు+ భోజన వసతి కలదు. Ph: 7075620328 / 9959575024. [HA-821118]

గమనిక

సాక్షి, తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

బ్యాంక్ ఆఫ్ బరోడా Bank of Baroda
ROSARB RAJAHMUNDRY
5వ అంతస్తు, 36-7-14, కొరియాలిస్టేర్, జస్టీస్‌పేట, రాజమండ్రి-533102.
ఫోన్: 0883-2490509. Email : sarrjy@bankofbaroda.com

స్థిరాస్తుల విక్రయం కొరకు అమ్మకం నోటీసు అనుబంధం-IV-ఎ (రూల్ 6(2) & 8(6) చూడవలెను)
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 6(2) & 8(6)లోని నిబంధనలతో చదువుతూ సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఈ-వేలం అమ్మకం ప్రకటన)

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు), తనఖాదారు(లు) మరియు హామీదారు(లు) కు తెలియచేయునది ఏమనగా ఈ దిగువ వివరించబడిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటార్ గారికి తనఖా / ఛార్జ్ చేయబడి బ్యాంక్ ఆఫ్ బరోడా యొక్క అధీకృత అధికారిచే (సెక్యూర్డ్ క్రెడిటార్) స్వాధీనము చేసుకొనబడి ఈ దిగువ చెప్పబడిన ఖాతా(లు) యొక్క మొత్తములు తిరిగి వసూలు చేసికొనుటకు సదరు స్థిరాస్తులను "ఎక్కడ ఏది ఉన్నదో", "అది ఎలా ఉన్నదో" అలా" మరియు "అక్కడ ఏది ఉంటే అది" ప్రాతిపదికన అమ్మకం జరుపబడును. ఋణగ్రహీత(లు)/ తనఖాదారు(లు)/హామీదారు(లు)/ సెక్యూర్డ్ లస్సెట్స్/లు/బకాయిలు/రిజర్వ్ ధర /ఈ-వేలం తేదీ & సమయం, ధరావత్తు మరియు బిడ్ పెంపుదల మొత్తం వివరాలు ఈ దిగువ పేర్కొనబడినవి.

ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారుల పేర్లు మరియు చిరునామా	స్థిరాస్తుల వివరములు	బకాయి మొత్తం	రిజర్వు ధర, ధరావత్తు & బిడ్ పెంపుదల	స్వాధీనం యొక్క స్వభావము లాంఛనాత్మకంగా / భౌతికం
1. శ్రీ పాలిక విడివిడి ప్రసాదు (ఋణగ్రహీత), తండ్రి: రామారావు, డి.నెం 69-6ఎ-19/3ఎ, గైగోలుపాడు, NFCL పైప్‌లైన్ రోడ్, చైతన్య కాలేజ్ దగ్గర, కాకినాడ-533003, ఆంధ్రప్రదేశ్. 2. శ్రీమతి పాలిక సావిత్రి (సహ-ఋణగ్రహీత), భర్త: శ్రీ పాలిక విడివిడి ప్రసాదు, డి.నెం 69-6ఎ-19/3ఎ, గైగోలుపాడు, NFCL పైప్‌లైన్ రోడ్, చైతన్య కాలేజ్ దగ్గర, కాకినాడ-533003, ఆంధ్రప్రదేశ్. అకౌంట్ నెం.లు. 27860600018947 మరియు 27860600019355.	ఆంధ్రప్రదేశ్, కాకినాడ జిల్లా, సామర్లకోట మండలం, సామర్లకోట ఎన్.ఆర్.ఓ, చనసపాడు గ్రామం & గ్రామ పంచాయతీ, డోర్ నెం 3-167, ఆర్ ఎస్ నెం 264/2 లో ఉన్న 100 చదరపు గజాల ఖాళీస్థలం గల ఆర్సిసి రూఫ్ గ్రౌండ్ నివాస భవనం కలిగి ఉన్న ఆస్తి. హద్దులు: తూర్పు: లేఅవుట్ ప్లాన్ ప్రకారం ప్లాట్ స్థలం నెంబర్ 41, పడమర: లేఅవుట్ ప్లాన్ ప్రకారం రోడ్, ఉత్తరం: బత్తుల వెంకటేష్ గారికి విక్రయించిన ఈ ప్లాట్ లోని స్థలం, దక్షిణం: లేఅ